# శ్రీ శేషుదేవులు నిరాకార సత్యప్రభువును గురువుగా ఆరాధించి సత్యమును గ్రహించినారు

సమస్త విశ్వాన్ని సృష్టించి, ప్రేమతో పోషించుచున్న శక్తియే సత్యము, భగవంతుడు. ప్రతి మహాత్ముడు ఈ సత్యమునే అన్వేషిస్తారు, ఆరాధిస్తారు, విశ్వసిస్తారు, అనుసరిస్తారు, బోధిస్తారు. కొందరు నిరాకారమని చెప్పినా, కొందరు సాకారమని చెప్పినా అందరూ చెప్పినది సర్వాంతర్యామియగు ఈ సత్యమును గూర్చియే. సత్యమును సాకారముగా పూజించే ప్రతి మహాత్ముడూ అనంతమైన సత్యమునకు ప్రతిరూపముగా ఏదేని ఒక దైవరూపమును ప్రతిష్టించుకుని కొలుస్తారు. శ్రీకబీర్‌దాస్ సత్యమునకు ప్రతిగా శ్రీరాముడ్ని, శ్రీతుకారాం శ్రీపాండురంగడ్ని సత్యమునకు ప్రతిరూపముగా కొలిచినారు. శ్రీ మహాత్మాగాంధీజీ సత్యమునకు ప్రతిరూపముగా శ్రీరాముడ్ని కొలిచినారు. శ్రీరామకృష్ణ పరమహంస సత్యమునకు ప్రతిరూపముగా శ్రీ కాళీమాతను కొలువగా శ్రీ శేషుబాబు గారు సత్యమునకు ప్రతిరూపముగా శ్రీ యేసుప్రభువు రూపమును కొలిచినారు.

శ్రీ శేషుబాబుగారు తమ జీవితకాలమంతటిలో ఎవ్వరి నుండి జ్ఞానబోధను ఆలకించలేదు, స్వీకరించలేదు. అలాగే ఏనాడూ దైవీగ్రంధములను చదివియుండలేదు. ఎట్టి గ్రంధజ్ఞానముగానీ, ఏ గురుబోధగానీ లేకుండానే కేవలము తన ఆలోచనలతోనే సత్యమును అన్వేషించేవారు. తన చుట్టూ ఉండే వ్యక్తులందరిలోను, తనకు తారసపడిన పరిస్థితులన్నింటిలోను ప్రతిక్షణము సత్యమునే అన్వేషించేవారు. దేహ సంబంధమైన గురువెవ్వరూ తనకు లేరు కాబట్టి తనకు తెలియుచున్న సత్యమునంతటినీ నిరాకారమందున్న సత్యమే తనకు గురువై బోధించుచున్నారని భావించెడివారు. సత్యమే తనకు గురువని, అట్టి సత్యమునకు ప్రతిరూపముగా తాను స్వీకరించిన శ్రీ యేసుక్రీస్తు ప్రభువే తనకు గురువని భావించెడివారు.

 continue...

శ్రీ గురుదేవులు గ్రంధజ్ఞానమెరుగకపోయినప్పటికీ, తదుపరి కాలములో తన శిష్యులను భగవద్గీత, బైబిలు, ఖురాను వంటి గ్రంధములను, శ్రీరామకృష్ణులు, శ్రీ మెహెర్ బాబా, శ్రీ సాయిబాబా, శ్రీ రమణమహర్షి వంటి మహాత్ముల చరిత్రలను చదవమని ప్రోత్సహించేవారు. ఎవరైనా ఏదైనా గ్రంధములో తమకు అర్ధము కాని విషయాలను గూర్చి అడిగితే, ఆ విషయాలలోని అసలైన పరమార్ధాన్ని శిష్యులకు విడమరచి చెప్పేవారు. ఏ గ్రంధము చదువక పోయినప్పటికీ అన్ని గ్రంధముల యొక్క

